**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎ. శంకర్ నారాయణ**

**సి. సి. సి. ఎ.నెం. 83 & 84/2014 లోని**

**సి. సి. సి .ఏ . ఎం. పి. నెంబర్లు. 383 &384 /2014**

**ఉమ్మడి ఉత్తర్వు:**

కక్షిదారుల మధ్య అంశము పరిష్కరించబడి నందువలన మరియు ఇరు కక్షిదారులు కలసి క్లాజులలో 1 నుండి 5 లోని నిర్దిష్ట పర్చుట ద్వారా 18-07-2016 నాటి రాజీ మెమో లోని షరతులపై రాజీ నమోదు చేయమని మరియు అందలి షరతుల క్రింద డిక్రీని మంజూరు చేయమని కోరుతూ సెక్షన్ 151 సి. పి. సి. తో పాటు చదవబడిన ఆర్డర్ XXIII రూల్ 3 క్రింద సి సి సి ఏ.ఎం.పి. నెం. 383&384/2016ను దాఖలు చేసిరి.

**2.** ప్రతివాది/అద్దెదారుడు మరియు యజమాని రాజ్య లక్ష్మి యొక్క జి. పి. ఎ. అయినా మరియు ఆమె తండ్రి ఎస్.బాబురావు వ్యక్తిగతముగా హాజరైనారు. వారి మధ్య కుదిరిన ఒప్పందపు షరతుల క్రింద అప్పీళ్లను పరిష్కరించాలని వారు కోరినారు. ఇరు పక్షాల న్యాయవాదులు వారికి చెందిన కక్షిదారులను గుర్తించారు.

**3.** 2016 జులై 18వ తేదీ నాటి రాజీ పత్రం లో పేర్కొన్న రాజీ షరతుల ను ఇరు పక్షాల కు వివరించినపుడు, అవి నిజమైనవని, సరైనవని వారు అంగీకరించారు.రాజీ నిబంధనల ప్రకారం, ప్రతివాది/అద్దెదారుడు 2016 డిసెంబర్

31వ తేదీ న లేక అంతకు ముందే అంశములోని ప్రాంగణాన్ని ఖాళీ చేయవలసి యుండును, ఈ కోర్టుకు హామీ పత్రమును సమర్పించాల్సి ఉంటుంది. దాని ప్రకారం, రూ.100/- స్టాంప్ పేపర్ పై రూపొందించిన హామీని ప్రతివాది/అద్దెదారుడు ఈ కోర్టు ముందు దాఖలు చేశారు, ఇది రికార్డులో భాగంగా ఉంటుంది. రాజీ పత్రం లోని రెండవ నిబంధన అద్దె బకాయిలకు సంబంధించినది, దీని ప్రకారం, పిటిషనర్ వద్ద ఉన్న డిపాజిట్ 01.03.2016 నుండి 31.12.2016 వరకు చెల్లించవలసిన అద్దె కిరాయిలు సర్దుబాటు చేయుటకు సరిపోతుంది. ఈరాజీ మెమో యొక్క 3 వ క్లాజు ప్రకారం, ప్రతివాది 31.12.2016 వరకు విద్యుత్ మరియు నీటి చార్జీలు అన్ని బకాయిలు చెల్లించవలసి ఉంటుంది.

**4.** 2016 జులై 18వ తేదీన ఇరు పక్షాల మధ్య కుదిరిన ఒప్పంద పత్రం నిబంధనలు, షరతులను దృష్టిలో ఉంచుకుని సి సి సి సి ఎ ఎమ్ పి. సంఖ్య 383& 384 లో రాజీ నిబంధనలను నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది.తదనుగుణంగా, సిసిసిఎ సంఖ్య 83,84లను రాజీ షరతులపై పరిష్కరించడం జరిగింది.రాజీ నిబంధనలు డిక్రీ లో భాగం గా ఉండవలెను.

**5.** ఈ అప్పీళ్లలో ఏవైనా పిటిషన్లు పెండింగ్లో ఉంటే అవి ముగించబడినవి. ఖర్చులకు సంబంధించి ఎలాంటిఉత్తర్వు లేదు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

**న్యాయమూర్తి, ఎ. శంకర్ నారాయణ**

తేదీ : 28.07. 2016